www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 03, నవంబర్ 2024 పేజీలు: 04



జర్నలిస్ట్ ఉపేందర్‌పై తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు..




# యూట్యూబ్ జర్నలిస్ట్ ఉపేందర్ ఆడియో కాల్‌పై భగ్గుమన్న కాంగ్రెస్

- మాజీ మంత్రి అండతో ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్నట్టు ఆడియో కాల్ బట్టబయలు: తొర్రూరు కాంగ్రెస్ కార్యకర్తలు..
- మీడియా అంటే.. ఒకరి స్వార్థం కోసం.. ఇంకొకరిపై బురద చల్లడమేనా?: దేవరుప్పుల కాంగ్రెస్ నాయకులు
- అబద్ధాన్ని అందంగా అల్లి పబ్బం గుడుపుకోవటానికేనా..? పెద్దవంగర రాయపర్తి కాంగ్రెస్ కార్యకర్తలు..
- ఎవరి కోసం..? ఎందుకోసం?

- పబ్లిసిటీ కోసమా..! పైకం కోసమా..!: పాలకుర్తి, కొడకండ్ల కాంగ్రెస్ నాయకులు
- పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని పోలీసుస్టేషన్లలో కాంగ్రెస్ ఫిర్యాదు..
- యూట్యూబ్ ఛానల్‌లో యాంకర్‌గా పనిచేసే ఉపేందర్‌పై చర్యలు తీసుకోవాలి: నేటి ఫోకస్‌న్యూస్‌తో కాంగ్రెస్ నాయకులు

వరంగల్ బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి):

ఓ యూట్యూబ్ ఛానల్ యాంకర్.. ఓ వ్యక్తి విలువలకు తిలోదకాలు ఇచ్చి జర్నలిజాన్ని తాకట్టుపెట్టడం విచారకరం.మీడియా అంటే ప్రజ లకు, ప్రభుత్వానికి మధ్య వారధి గా ఉండాలని కానీ..కొందరు రాజకీయ నాయకుల స్వార్థానికి పనిచేస్తే జర్నలిజానికి విలువలు తగ్గుతాదే తప్పా...పెరగదు.స్వామి కార్యం, స్వకార్యం అన్నట్లు సదరు రాజకీయ నాయకుడు చెప్పినట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే మీద,పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మీద అసత్య ఆరోపణలు చేస్తు తగినంత ప్రతిఫలం తీసుకుంటు పబ్బం గడుపుకుంటున్నాడు..అని యూట్యూబ్ చానెల్ స్టూడియోలో యాంకర్‌గా మిగతా 2లో..







దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



పెద్ద వంగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## యూట్యూబ్ జర్నలిస్టు ఉపేందర్ ఆడియో కాల్‌పై

# భగ్గుమన్న కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి..)

పనిచేస్తున్న ఉపేందర్‌పై పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధ్వజమెత్తారు..ఉపేందర్ పనిచేసేది మీడియా సంస్థలో..కానీ నేతల చుట్టు ప్రదక్షణలు చేస్తాడని ఆరోపణలు జోరందుకుంటున్నాయి. ఇది అబద్ధం అని అనలేం ఎందుకంటే నిప్పులేనిది పోగరాదు కదా..! గత శాసన సభ ఎన్నికల ముందు నుండి ఓ మాజీ మంత్రితో కుమ్మక్కై పాలకుర్తి నియోజకర్గం ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిపై నిత్యం అకారణంగా అవాకులు చెవాకులు పేలుస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాడు.కారణాలు లేకుండా అతను చేసే తప్పుడు ఆరోపణలకు ఎప్పుడో ఒకసారి మూల్యం చెల్లుకోక తప్పదని ఇంత కాలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కానీ రోజు రోజుకు అతను ఆగడాలు ఎక్కువ కావడంతో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఆడియో కాల్ లీక్..

సిగ్నేచర్ స్టూడియోలో యాంకర్ గా పనిచేస్తున్న ఉపేందర్ హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత పాషకు ఫోన్ చేసి మాట్లాడిన ఆడియో ఇప్పుడు పాలకుర్తి నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. ఉపేందర్ పాషాకు ఫోన్ చేసి పాషా భాయ్ ఏమనుకుంటండ్లు అందరు.మీ క్యాడర్ బాగాలేదు మీమేదం మీద వీడియోలు చేస్తుంటే మీరు రెస్పాండ్ కావట్లేదు అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను రెచ్చగొట్టే విధంగా నువ్వు జర ఫేమస్ అవ్వాలంటే.. వెళ్లి నా మీద పోలీస్ స్టేషన్లో కేసు పెట్టు అని రెచ్చగొట్టే విధంగా మాట్లాడినాడు ఆయన.. ఆ విధంగా అనడంతో ఎట్లా అన్న ఏం చేద్దాం అంటావు అని అనడంతో మరింత రెచ్చగొట్టె మాటలు ఝాన్సీరెడ్డిని దూషించాడు.ఉపేందర్ మాట్లాడుతూ..పాషా భాయ్ మనకు ఏమి కాదు మన వెనుక సార్ ఉన్నడు ఆయన పిలిస్తే కేటీఆర్ హరీష్‌రావు వస్తారు..వాళ్ళు వస్తే వందలాది మంది రోడ్డుమీదకి వస్తారు. దీంతో మరింత పబ్లిసిటీ పెరుగుతాదని ఉపేందర్ పాషాతో అన్నాడు.

ఈ ఫోన్‌సంభాషణ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలకు చేరడంతో అందరు తీవ్రాగ్రహానికి గురై నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గురువారం అన్ని పోలీసు స్టేషన్లలో యూట్యూబ్ ఛానల్‌లో పనిచేసే యాంకర్ ఉపేందర్‌పై ఫిర్యాదు చేశారు.ఆయా పోలీసు స్టేషన్లలో ఆయనపై కేసు నమోదు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు ఈ విధంగా ఉంది.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హైదరాబాద్‌లోని సిగ్నేచర్ స్టూడియో యూట్యూబ్ ఛానల్‌లో యాంకర్‌గా పనిచేస్తున్న మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం,వెలికట్ట గ్రామ శివారు.తండాకు చెందిన ఉపేందర్‌తో కుమ్మక్కై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీరెడ్డిలను నిందిస్తూ, అసత్యప్రచారాలు చేస్తు అగౌరవ పరుస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నన్ను ఎవరు ఏం చేసినా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అండ ఉందని, అలాగే హరీష్‌రావు, కేటీఆర్ అండలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడు తున్నా ఉపేందర్‌పై చట్టరీత్య చర్య తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.మాలో మాకే తగువబెట్టే ఇలాంటి యూట్యూబర్ ఉపేందర్ పై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినారు. నిత్యం ప్రజలతో కలిసిపోయి పాలకుర్తి నియోజకవర్గం ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డిపై అలాగే ఇంచార్జి ఝాన్సీ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం యూట్యూబర్ తగదని, అధికారపార్టీ ఎమ్మెల్యే పై కారు కూతలు కూస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండిపడుతున్నారు. అయితే పథకం ప్రకారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సీ రెడ్డిని టర్గెట్ చేస్తున్న ఆ మాజీ మంత్రిపై కూడ చర్యలు తీసుకొని నియోజకవర్గంలో అభివృద్ధి జరిగేల చూడాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.



కొడకండ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు





పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు





రాయపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తొర్రూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## నేడు మండల మహాసభ

- జయప్రదం చేయండి
- సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 02:**



తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో నిర్వహిం చే సీపీఎం పార్టీ 5వ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తురు గ్రామంలో నిర్వహిస్తున్న మండల మహాసభకు పార్టీ సభ్యులు శాఖా కార్యదర్శులు గ్రామ పార్టీ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో గుర్తురులోని వై వి నగర్ పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య లు హాజరవుతున్నారని ప్రతి ఒక్కరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## కుల గణన సర్వే ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)**

**ఆర్ భరత్ నవంబర్ 2**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర సామాజిక ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వే పై శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలోనే కుల గణన పై స్పష్టమైన ప్రకటన చేశారని, సామాజిక న్యాయం కోసం ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని, ప్రజలందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అప్పుడే మనం అనుకున్న సామాజిక న్యాయం ప్రతి ఒక్కరికి దక్కుతుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు కుల గణన పైన సందేహాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, డాక్టర్ మోపతయ్య, కట్ట గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు విభాగాల చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే యశశ్విని







**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి**

ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికే అధిక ప్రాధాన్యత ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి నేడు రాయపర్తి మండలం, మైలారం గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి జన్నీ%శీ%గ్ మిల్లు మరియు మొరిపిరాల గ్రామంలోని శ్రీ హరిచందన జన్నింగ్ మిల్లులలో సీసీఐ ద్వారా ప్రత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమా%శీ%డ్ల యశశ్విని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తేమశాతం ద్వారా పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని రై తులు తేమశాతం తక్కువ ఉండేలా చూసుకొని ప్రభుత్వ మద్దతు ధర 7,521 రూ ,పొందాలని తెలిపారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,కేంద్రం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పైన వివక్ష చూపుతోందని అన్నారు,అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిందని, రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని తెలిపారు,ఇప్పటికే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మకంగా 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతీగా నిలిచిందన్నారు,రైతులను అన్ని విధాలుగా ప్రజా ప్రభుత్వం ఆదుకుంటామని తెలిపారు.ఎమ్మెల్యే యశశ్వినితో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరేడ్డి ఎల్లా రేడ్డి,మొరిపిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు రాజి రేడ్డి, మరియు మండల ముఖ్య నాయకులు, అధికారులు, తదితరలు, పాల్గొన్నారు..



## వీరశైవ సాహిత్య సదస్సుకు తరలిరండి

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) నవంబర్ : 2**

శ్రీశైల సూర్య సింహాసనాదీశ్వర శ్రీ శ్రీ శ్రీ 1008 జగద్గురువులో డాక్టర్ చెన్నా సిద్ధపండితరాధ్య శివాచార్య వాహ స్వామి వారి ఆశీస్సులతో, మరియు షటస్థల బ్రహ్మ శివాచార్య మహాస్వాముల, పూజ్య శ్రీ స్వాముల నేతృత్వంలో వీరశైవ సమాజం, ఎడ్ల బజార్ వారు ఆధ్వర్యంలో 3-11-2024 ఆదివారం ఉదయం 9:30 నుంచి 5:00 వరకూ నిర్వహించబడుతున్న వీరశైవ సాహిత్య సదస్సుకు అందరూ కూడా తరలి రావాలని వీరశైవ సమాజం, ఎడ్ల బజార్ అధ్యక్షులు గందిగే రాజు అన్నారు.

ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో శ్రీశైల జగద్గురువు గారి సాన్నిధ్యం లోనిర్వహించబడే సాహిత్య సదస్సు సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం ఎడ్ల బజారు వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించడం జరుగుతుందని వర్కింగ్ ప్రెసిడెంట్ అన్మిశెట్టి జయప్రకాష్ అన్నారు.

ఈ సదస్సు లో ప్రముఖ వక్తలు,ప్రవచన కర్తలచే ప్రవచనం,మరియు పత్ర సమర్పణాది కార్యక్రమాలు ఉంటాయని ఈ కార్యక్రమంలో పూజ్య గురువులు స్వాములు పాల్గోననున్నారు.అని సమాజం నిర్వాహకులు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్)నవంబర్ : 2**



సదాశివపేట పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఎమ్మార్వో సరస్వతి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్, ఏవో రమేష్ ,ఏ ఈ ఓ శ్రీదేవి ,ఎం విజయ్ కుమార్ ఎక్స సీఈఓ, పిఎసిఎస్ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు గుడ్ న్యూస్

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) నవంబర్ : 2**



సంగారెడ్డి జిల్లా కొత్తలాపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే బిసి రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ లో ప్రిన్సిపాల్ కె. స్రవంతి మేడం,వైస్ ప్రిన్సిపాల్ జి మహేశ్వరి,తోటి టీచర్స్ బాల బాలికల విద్యార్థులు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కొత్తలాపూర్ విలేజ్ లో మాత్మ జ్యోతిబాయ్ పూలే బిసి రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాల బాలికల విద్యార్థుల గురుకుల పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలకు గుడ్ న్యూస్ గా కాస్మెటిక్స్ ఉన్న చార్జెస్ కంటే దీపావళి కానుకగా తీపి కబురుగా చార్జెస్ 40 శాతం పెంచినందుకు సీ ఎం. రేవంత్ రెడ్డి గురుకుల పాఠశాల యందు ప్రిన్సిపాల్ %ఖ% స్రవంతి మేడం జి మహేశ్వరి ఏటీపీ మేడం సిహెచ్ అన్నపూర్ణ హిమబిందు అపర్ణ మునియమ్మ మునేశ్వరి ఐ స్వప్న నర్స స్వరూప రమాదేవి చైతన్య విక్టోరియా రాణి కావ్య టి స్రవంతి మమత మహాలక్ష్మి అంబిక అనూష అపర్ణ దివ్య సుజాత పిఈడి రజిని టీఈడి స్వర కణం దుర్గా స్వరూప తోటి సహాయక టీచర్స్ తో బాల బాలికల విద్యార్థులు టీచర్స్ అందరూ కలిసి ఘనంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ టీచర్స్ మరియు విద్యార్థులు అందరి తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంతోషంతో సెలబ్రేషన్ చేసుకోవడం జరిగింది.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 2**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటన ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలియజేశారు. అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్ నేత్రాలయం వారి సౌజన్యంతో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పాల్గొనే ప్రారంభించనున్నారని తెలియజేశారు.

## నీలంమధు ముదిరాజ్ ను ఘనంగా సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) సంగారెడ్డి : 2**


సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవనము నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి , రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎం.పి. కంటెస్టెడ్ అభ్యర్థి మరియు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ అయిన నీలం మధు ముదిరాజ్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు వారి కుల బందువులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే ఇంటింటి సర్వేకు మన ప్రభుత్వం 56 కాలమ్స్ నకు సంబంధించిన వివరాలను పొందుపరిచిందని, వాటికి కచ్చితంగా మన మందరం



సమాధానం ఇస్తూ ఇట్టి సర్వేను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ముఖ్య విషయ ఏమంటే ముదిరాజ్ బంధువులందరూ తమ పేరుపక్కన ముదిరాజ్ అని వివరంగా రాయించాలని , అప్పుడే మన రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య కచ్చితంగా తెలుస్తుందని పులిమామిడి రాజు విజ్ఞప్తి చేశారు. దీని ప్రకారంగానే మనకు రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో ముదిరాజులకు రిజర్వేషన్ లభిస్తుందని తెలియపరిచారు. కావున ప్రతి ఒక్కరూ ఇట్టి సర్వేకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తదుపరి ఇంత చక్కటి బీసీ కులగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకుగాను సి.ఎం రేవంత్ రెడ్డికి పత్రికా ముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి మరియు సదాశివపేటకు సంబంధించిన ముదిరాజులు మాజీ కౌన్సిలర్ పట్నం సుభాష్, నల్ల శంకర్, రఘు, సంగారెడ్డి ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, తిర్మల్, జనార్ధన్, కోత్లాపూర్ శ్రీనివాస్, రామ కృష్ణ, రాములు మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి వడ్ల గింజను కొంటాం..

## -మార్కెట్ యార్డులో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి హామీ ఇచ్చారు. శనివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా సహకార సంఘం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 3 వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఈ ఏడాది మొత్తం 241 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని మహిళా సంఘాల ద్వారా 151 సహకార సంఘాల ద్వారా 117 మెప్మా ద్వారా 2 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన తెలిపారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు అన్నదాతలపై మొసలి కన్నీరు కారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి వాటిని రైతులు నమ్మొద్దని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో అవసరం ఉన్న మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని స్థానిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మరిన్ని సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చేందుకు అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు గన్ని బ్యాగులు ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల సమాచారాన్ని నమోదు చేసుకోవాలని డబ్బుల చెల్లింపుల్లోనూ ఎటువంటి తేడాలు లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మెగా రెడ్డికి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి మున్సిపల్ చైర్మన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 2**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మెస్ డైట్ చార్జీలు మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు నాగర్ కర్నూలు జిల్లా ఎన్ఎస్ యువై అధ్యక్షులు రామావత్ సంతోష్ నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వసతి గృహాలు మరియు ఆశ్రమ పాఠశాలలో ఉన్నటువంటి పెద్ద విద్యార్థుల యొక్క భవిష్యత్తు గురించి ఆలోచించి వారి యొక్క డైట్ చార్జీలు మరియు కాస్మోటిక్ చార్జీలను 40 శాతం మేరకు పెంచాలన్న అధికారుల నేతృత్వంలోని కమిటీ ప్రతిపాదన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి యదార్థంగా ఆమోదించడం జరిగినది. ఏ పెంపుదల వల్ల రాష్ట్రంలో ఉన్నటువంటి వసతి గృహ విద్యార్థులు 7,6575 మంది విద్యార్థులకు ప్రయోజనము చేకూరుతుందని ఈ కీలకమైన నిర్ణయాన్ని తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్ ఎస్ యు ఐ నాగర్ కర్నూలు జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం డైరెక్టర్ పవన్ కుమార్, శ్రీనివాస రాథోడ్ చందర్ నాయక్ దశరథ నాయక్ పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొనే ఉపాధ్యాయులకు పటిష్ట శిక్షణ

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొనబోయే ఉపాధ్యాయులకు అందరికీ సోమవారం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర ఇంటింటి సర్వేలో ఉపాధ్యాయుల పాత్ర, డేటా ఎంట్రీ విషయంపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో పాల్గొనబోయే ప్రాథమిక ఉపాధ్యాయులందరికీ సోమవారం తహసీల్దార్లు, ఎంపీడీవో, ఎంపీవోల ఆధ్వర్యంలో మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టీచర్లకు ఎన్యుమరేషన్ బ్లాకులను కేటాయించే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. అదేవిధంగా, సర్వే ప్రారంభమైన తర్వాత డేటా ఎంట్రీ ప్రక్రియను కూడా వేగంగా, పకడ్బందీగా చేయాలన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా సర్వేకు సన్నద్ధం కావాలన్నారు. సమావేశంలో ఎమ్మార్వో కిషన్, సీపీవో భూపాల్ రెడ్డి, విద్యా శాఖ అధికారులు మహానంది, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మెగారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిన టిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని ఎమ్మెల్యే మెగా రెడ్డి విమర్శించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణం ఉన్న ప్రతి రైతుకు మాఫీ చేయడం ఖాయమని ప్రజా వేదికల పైన ప్రసంగాలు ఇచ్చినంత మాత్రాన నిజాలు అబద్ధాలు కావని హితవు పలికారు. రైతు రుణమాఫీ చేస్తామని పదేళ్లపాటు కాలయాపన చేసిన టిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన పోరాటం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అన్ని వనరులున్న తెలంగాణను ఏడు లక్షల 12 వేల కోట్ల అప్పుచేసి అప్పుల కుప్పగా మార్చిన



టిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు.




# వినియోగదారుల ఫోరం జిల్లా కార్యవర్గం ఎంపిక

## -జిల్లా అధ్యక్షులుగా బెక్కరి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంకటేష్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వినియోగదారుల ఫోరం జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామగిరి హరిబాబు, జనరల్ సెక్రటరీ టి. శివకుమార్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల హక్కుల సంస్థ (హైదరాబాద్) కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ ఎంపికలో జిల్లా అధ్యక్షులుగా బెక్కరి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శివకుమార్, ఖలీల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణకుమారి, కె.నగేష్ జాయింట్ సెక్రెటరీలు బెక్కరి సత్యనారాయణ బాలరాజు లను అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించి నియామక పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు.

# నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు రాచాల ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**




వనపర్తి జిల్లాకు బదిలీపై వచ్చిన నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాస్ శని వారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన ప్రభు వినయ్ అవినీతి అక్రమాల ఆరోపణలతో ఇటీవలే ప్రభుత్వం అతనిని సస్పెండ్ చేసి అయన స్థానంలో బి. శ్రీనివాస్ ను నియమించింది. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, బాలరాజు యాదవ్, మధు గౌడ్, మహిందర్ నాయుడు, శివ గౌడ్, సాయిబాబ, మ్యాదరి రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.